విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 5 మార్చి 2025 పేజీలు : 5 వెల : 2.00

## 6న తెలంగాణ మంత్రివర్గ సమావేశం




బడ్జెట్ సమావేశాలు దగ్గర పడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. అందుకోసం ఈనెల 6న కేబినెట్ మీటింగ్ నిర్వహించనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమావేశం జరగనుంది. కాగా ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలను చర్చించనున్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పలువురు మంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్ళి ప్రధాని మోడీతో రాష్ట్రంలోని పలు కీలక ప్రాజెక్టులపై చర్చించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వాటిపై కేబినెట్ లో సీఎం చర్చించనున్నట్లు సమాచారం.

## లక్షల మంది పిల్లలకు ప్రాణదానం
## అరుదైన రక్తం ఉన్న వ్యక్తి కన్నుమూత




ఆయన పేరు జేమ్స్ హారిసన్. చాలామంది ఏడాదికి ఒకసారి బ్లడ్ డొనేట్ చేస్తే చాలు అనుకుంటారు. కొందరైతే అసలు బ్లడ్ ఇవ్వనే కూడదంటారు. అతికొద్దిమంది మాత్రమే తరచుగా బ్లడ్ డొనేట్ చేస్తూ తమ ఉదారత్వం చాటుకుంటుంటారు. కానీ.. జేమ్స్ హారిసన్ మనసున్న మానవుడు. 88 ఏళ్లుగా ఆయన రక్తదానం చేస్తూనే ఉన్నాడు. ఎంతగా అంటే.. 3 వారాలకు ఒకసారి అతడు తన రక్తాన్ని దానం చేశాడంటే నమ్మగలరా. నమ్మాల్సిందే. అందుకే అతడిని ఆస్ట్రేలియా దేశం హీరోగా భావిస్తోంది.జేమ్స్ హారిసన్ 1936 డిసెంబర్ 27న పుట్టారు. 14 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు అతడికి ఛాతి భాగంలో ఆపరేషన్ జరిగింది. 13 లీటర్ల బ్లడ్ అవసరం అయింది. సర్జరీ తర్వాత 3 నెలలు హాస్పిటల్ లోనే ఉన్నాడు. రక్తమే తనను రక్షించిందని ఆయన అనుకున్నాడు. తన రక్తం కూడా వేరేవాళ్లకు ఇలాగే ప్రాణం పోయాలని భావించి 18 ఏళ్ల వయసు వరకు ఆగి ఆ తర్వాతా క్రమం తప్పకుండా ఆయన రక్తదానం చేస్తూ వచ్చాడు.రీసస్ అనే వ్యాధిని నయం చేసే యాంటీబాడీలు ఎక్కువగా ఉన్న చిక్కదనపు రక్తం ఆయనకు ఉందని రక్త పరీక్షల్లో తేలింది.చిన్నపిల్లల్లో రక్తానికి సంబంధించిన వ్యాధి ని నయం చేసే లక్షణాలు అతడి రక్తంలో ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. నవజాత శిశువుల రక్తంలో ఆర్ హెచ్ డి సమస్యను అధిగమింపచేసే.యాంటీ డి యాంటీబాడీస్.హారిసన్ రక్తంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నట్టు తెలింది.అలా హెచ్డీఎన్ అనే వ్యాధి బారిన పడి చనిపోకుండా.హారిసన్ రక్తం పసిపిల్లలకు సంజీవనిగా పనిచేసింది.హారిసన్ రక్తం అరుదైన రకం అని జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చాక అతడికి ఒక మిలియన్ డాలర్స్ జీవిత బీమా చేయించారు. ఆ తర్వాత అతడి రక్త నమూనాలతోనే.యాంటీ –డి ఇమ్యూన్ గ్లోబులిన్ అనే మెడిసిన్ కూడా తయారైంది. అత్యంత అరుదైన తన రక్తంతో. ఆయన 2.4 మిలియన్ అంటే.. 24 లక్షల మంది గర్భస్థ శిశువులకు,గర్భవతులకు ప్రాణం పోశాడు. అందులో ఆయన కూతురు ట్రాసే కూడా ఉంది.

## మహిళలకు రూ.2,500 ఇవ్వాలి




మహిళా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.మహిళలను మోసం చేయాలని చూస్తే కాంగ్రెస్ సర్కారును మట్టికరిపిస్తామని ఆమె హెచ్చరించారు. వరంగల్?లో ఏర్పాటు చేయబోయే విమానాశ్రయాని కి రాణి రుద్రమదేవి పేరు పెట్టాలన్నారు. ఆమె తన నివాసంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించి.. సీఎం రేవంత్ రెడ్డికి పది వేల పోస్టు కార్డులను పంపించారు. మార్చి 8 నాటికి సీఎం రేవంత్ స్పష్టమైన ప్రకటన చేయ కపోతే.. 10 వేల మంది మహిళలం 10 వేల గ్రామాలకు వెళ్తామని, అన్ని గ్రామాల్లోని మహిళలను కూడగట్టి సోనియా గాంధీకి లక్షలాది పోస్టు కార్డులను పంపిస్తామని పేర్కొన్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామిని
## దర్శించుకున్న హర్యానా రాష్ట్ర గవర్నర్



ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, మెదక్ ఎంపీ రఘునందన్ తో కలిసి మంగళవారం దర్శించుకున్నారు.ఆలయానికి వచ్చిన దత్తాత్రేయ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.మల్లికార్జున స్వామిని దర్శించుకొని,గర్భాలయంలో శివలింగానికి అభిషేకం చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముఖమండపంలో పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలు,తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి మెమో టోను అందజేశారు.ముఖమండపంలో పట్నం వేసిన అనంతరం ఒగ్గు పూజారులు దత్తాత్రేయకు, రఘునందన్ కు గొంగళ్ళు అందజేశారు.అంతకుముందు సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆధ్వర్యంలో పోలీసుల గౌరవ వందనాన్ని దత్తాత్రేయ స్వీకరించారు. మల్లికార్జున స్వామి క్షేత్రానికి హర్యానా గవర్నర్, మెదక్ ఎంపీ రఘునందన్ వస్తున్న తరుణంలో సీపీ అనురాధ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఏసీపీ సతీష్ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రామాంజనేయులు, ప్రత్యేక అధికారి రామకృష్ణ,సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట సీపీ అనురాధ,ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున, ఒగ్గు పూజారులు, ఆలయ సిబ్బంది, ధర్మకర్తలు,బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విషెస్ చెప్పిన సీఎం రేవంత్



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటర్ పరీక్ష రాసే విద్యార్థుల కోసం ఒక సందేశంలో విషెస్ తెలియజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. బంగారు భవిష్యత్తుకు మరో అడుగు వేస్తున్న తరుణంలో లక్ష్యంపైనే గురిపెట్టాలని సందేశంలో సీఎం తెలిపారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## క్షణంలో తొలగిస్తాం
### ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలకు మీనాక్షి మాస్ వార్నింగ్



పార్టీలో అంతర్గత గొడవలపై ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సీరియస్ అయ్యారు. ఇకపై ఎవరైనా గొడవ పడినా, పార్టీపై బహిరంగంగా కామెంట్స్ చేసినా ఊరుకునే ప్రసక్తే లేదని నేతలకు వార్నింగ్ ఇచ్చారు.నియోజకవర్గాల్లో ఇన్‌చార్జిల వల్లే సమస్యలు ఏర్పడితే వారిని తొలగించేందుకు ఒక్క క్షణం కూడా ఆలోచించం అని తీవ్ర హెచ్చరికలు చేశారు. మంగళవారం గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మెదక్ లోక్‌సభ నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ స్థితిగతులు, ఫలితాలపై సమీక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలల ప్రజాపాలనలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పై చర్చించారు.చారిత్రాత్మక నిర్ణయాలైన కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ పైనా అభిప్రాయాలు తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎలా ఉందని తెలుసుకున్నారు. సంస్థాగతంగా పార్టీ నిర్మాణం, కమిటీల ఏర్పాటుపైనా కీలకంగా చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు మీనాక్షి దిశానిర్దేశం చేశారు. పార్టీలో పాత, కొత్త నేతల మధ్య సమన్వయం లోపించకుండా.. ఐక్యంగా ముందుగు సాగాలని హితువు పలికారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. పార్టీ లైన్ దాటితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని మరోసారి హెచ్చరించారు.నియోజక వర్గ ఇన్‌చార్జిలు బాధ్యతాయుతంగా వ్యవహరించి అందరినీ కలుపుకుపోవాలని చెప్పారు. నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమీక్షలో ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, పోటీ చేసిన అభ్యర్థులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేత



**జహీరాబాద్, మార్చి 4 (మన వార్తా):** జహీరాబాద్ పట్టణం ఆదర్శ విద్యాలయంలో ఈనాడు ఆధ్వర్యంలో క్విజ్, వ్యాస రచన, ఆరోగ్య జీవన శైలి, ఉపన్యాస, సైబర్ క్రైమ్ కంప్యూటర్ ఆధారిత నేరాల పై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా ధ్రువ పత్రాలను అందజేశారు. ఆదర్శ విద్యాలయ విద్యార్థుల్లో క్విజ్ పోటీ లో సంతోష్ చారి ద్వితీయ బహుమతి సాధించగా, వ్యాస రచన పోటీల్లో అక్షయ, ఉపన్యాస పోటీల్లో సఫూర మహీన్ తృతీయ బహుమతి సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ పద్మావతి రావు, ఉపాధ్యాయులు విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు.

# భార్యపై అనుమానంతో భర్త కత్తితో దాడి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 4 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పాల్వంచ పట్టణంలో భార్యపై అనుమానంతో భర్త కత్తితో జరిగిన సంఘట. మంగళవారం సుమారు ఉదయం 10 గంటలకు పాల్వంచ పట్టణంలో జరిగింది. పాల్వంచ వర్తక సంఘ భవనం పక్కన అద్దెకు ఉంటున్న (రేగా లక్ష్మీ వయసు 28 సంవత్సరాలు ) భర్త రవీందర్ గత సంవత్సరాల కాలం నుంచి పాల్వంచలో నివాసం ఉంటున్నారు వీరికి గత కొంతకాలంగా గొడవ జరుగుతూ వస్తుంది ఈరోజు సుమారు 10 గంటల సమయంలో భర్త భార్యల మధ్య గొడవ జరిగింది ఆవేశంలో భార్యపై భర్త కత్తితో దాడి చేశారు ప్రస్తుతం భార్య లక్ష్మి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.

# గెలిచిన ఎమ్మెల్సీలు 317 జీఓ పై గొంతు విప్పాలి



**ఎనౌబాద్ జగన్నాథ్ బిజెపి కన్వీనర్**

**జహీరాబాద్, మార్చి 4 (మన వార్తా):** భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య మొదటి ప్రాధాన్య ఓటుతో విజయం సాధించడం అభినందనీయమని బిజెపి జహీరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి నౌ బాద్ జగన్నాథ్ పత్రికకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటేసిన ఉపాధ్యాయులకు బిజెపి జహీరాబాద్ నియోజకవర్గం తరఫున జగన్ ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో 317 జీవో పై ఎమ్మెల్సీలు తమ గొంతును శాసన మండలిలో వినిపించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బ్రిడ్జి పనుల్లో నిర్లక్ష్యం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**శేరిలింగంపల్లి, మార్చ్ 04 (మన వార్త ప్రతినిధి)**
శేరిలింగంపల్లి,నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి నిత్యం ప్రజలతో కలిసి పనిచేస్తున్నారు. ఈ క్రమంలో 10వ రోజు ప్రజా సమస్యల పర్యటనలో భాగంగా లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జిని పరిశీలించారు. లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జి పనులు నిదానంగా సాగుతుండటంతో ప్రజలు, వాహనదారులు రోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనుల్లో నాణ్యత లేకపోవడం, మురుగు నీరు నిల్వ ఉండటం, వ్యర్థ పదార్థాలు తొలగించకపోవడం వల్ల రోడ్లు అపరిశుభ్రంగా మారాయి. రోజూ భారీగా ట్రాఫిక్ జామ్ అవ్వడం, ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. జనసేన పార్టీ డిమాండ్లు, లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జి పనులను తక్షణమే పూర్తి చేయాలి. ట్రాఫిక్ నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకుని, సిబ్బందిని ఏర్పాటు చేయాలి. వ్యర్థ పదార్థాలను తొలగించి, రహదారులను శుభ్రంగా ఉంచాలి. రోడ్లు సరిగా లేకపోతే 40 అంతస్తుల హైరైజ్ టవర్లకు అనుమతులు ఎలా ఇచ్చారు. శేరిలింగంపల్లి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు జనసేన పార్టీ నిరంతరం పోరాడుతుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని డాక్టర్ మాధవరెడ్డి గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జనసేన నాయకులు ఉలిసి శ్రీనివాసరావు,రాహుల్ రామాంజనేయులు,సాయి వెంకట్రావు,అడ్డాల భూలోకరావు, సురేష్ మరియు జన సైనికులు పాల్గొనడం జరిగింది.

# చికెన్ పై అపోహలు నమ్మొద్దు – గుండె గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 04 (మన వార్త ప్రతినిధి)**
కొన్నాళ్ళు గా చికెన్ తింటే బర్డ్ ఫ్లూ వ్యాధి వస్తుందనే ఊహాగానాలు వచ్చిన నేపథ్యంలో ప్రజలు చికెన్ తినడం మానేశారని, కానీ వైద్యులు మాత్రం చికెన్ తినమనే చెప్తున్నారు కాబట్టి అపోహలు వీడాలని బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. వెంకబ్ చికెన్ సౌజన్యం తో మియాపూర్ డివిజన్ పరిధిలోని హెచ్ ఎం టి స్వర్ణ పూరి కాలనీ మెయిన్ రోడ్డు పై ఉన్న ఎలందర్ బాయిలర్స్ వారి స్నేహ చికెన్ సెంటర్ నిర్వాహకులు వేముల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 200 కిలోల ఫ్రీ చికెన్ ఫ్రై, 2 వేల గుడ్లు ఉచితంగా పంపిణి కార్యక్రమాన్ని బిజెపి డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ తో కల్సి ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు ప్రజలు చికెన్ పై అపోహలు వీడాలని, చికెన్, గుడ్లు బాగా ఉడికించి తినవచ్చని వైద్యులు తెలిపారని అయన అన్నారు. ఎక్కడో ఒకచోట వచ్చిన అనుమానం వార్తను చెడు ప్రచారం చేయడం వల్ల వ్యాపారులు తీవ్రంగా నష్ట పోయారని తెలిపారు. ఇప్పుడు ప్రజలు యదేచ్చగా చికెన్, గుడ్లు తినవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రాము, శివ, నరేష్, శ్రీనివాస్, పాపన్న, తదితరులు పాల్గొన్నారు.

# కొండ పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న గవర్నర్ బండారు దత్తాత్రేయ,ఎంపీ రఘునందన్ రావు



**జగదేవపూర్ మండల్ కొండ పోచమ్మ మార్చ్ 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
జగదేవపూర్ మండల పరిధిలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ దేవాలయంను హర్యానా గవర్నర్ దత్తాత్రేయ మెదక్ ఎంపీ రఘునందన్ రావు లు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం తెలిపారు. కొండపోచమ్మ తల్లికి బోనం నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గవర్నర్ దత్తాత్రేయను శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు బుద్ధ మహేందర్ గవర్నర్ ను జిలేబితో తులాభారం నిర్వహించి ఆకట్టుకున్నారు. అనంతరం, బీజేపీ సీనియర్ నాయకుడు కప్పర ప్రసాద్ రావు,కురుమ సంఘం ఆధ్వర్యంలో బండారు దత్తాత్రేయ కు,ఎంపీ రఘునందన్ రావుకు ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ,ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కొండ పోచమ్మ అమ్మవారి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరిశంకర్ వివిధ మండలాల బిజెపి అధ్యక్షులు ఐలయ్య సాయిరెడ్డి రామిరెడ్డి నాయకులు కృష్ణమూర్తి రాములు శ్రీధర్, బాలరాజు, కొంపెల్లి కృష్ణ, గుర్రం శ్రీధర్,గణేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని ఐలయ్య సంస్మరణ సభను జయప్రదం చేయండి



**–మార్చ్ 9 సుజాత నగర్ లో వేలాదిమందితో సభ...**
**–విలేకర్ల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు...**
**–అన్నవరపు కనకయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 4 (మనవార్త ప్రతినిధి)**
సిపిఎం రాష్ట్ర నేత కాసాని ఐలయ్య సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాసాని సంస్మరణ సభకు జిల్లావ్యాప్తంగా సన్నాహాలు చేస్తున్నట్లు గ్రామ గ్రామాన జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేసి మార్చి 9 సుజాతనగర్ సభకు వేలాదిగా ప్రజలను సమీకరించి సభ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కాసాని పోరాటం స్మృతులను ఆయన స్ఫూర్తిని నేటి తరానికి అందించడానికి కాసానిస్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం అవ్వడానికి ఈ సభను ఉపయోగించనున్నట్లు ఆయన తెలియజేశారు అందుకని కాసాని తోపాటు ఉద్యమంలో పనిచేసిన నాయకులను ఇతర రాజకీయ పార్టీల నాయకులను కూడా ఆహ్వానించి ఘనంగా కాసాని ఐలయ్యకు నివాళులు అర్పించనున్నట్లు తెలియజేశారు. సంస్మరణ సభ సందర్భంగా కాసాని ఐలయ్య లక్ష్మి దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ సభకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం బి వెంకట్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మరియు ఇతర రాష్ట్ర నాయకత్వం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకత్వం పార్టీ శ్రేణులు ఈ సభలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. కాసాని స్ఫూర్తితో పేదల సమస్యలపై భవిష్యత్ పోరాటాలను నిర్వహిస్తామని అందుకు ప్రజలను సన్నద్ధం చేస్తామని కాసాని పోరాటాలు చిరస్థాయిగా నిలిచే విధంగా ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. కాసాని స్ఫూర్తితో ప్రజా పోరాటాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించి కాసాని స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. మార్చి 9నజాతనగర్ లో జరిగే సంస్మరణ సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మండల కార్యదర్శి వీళ్ళ రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట్రాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి బ్రహ్మోత్సవాలకు మంత్రుల రాకతో పకడ్బందీ ఏర్పాట్లు



**జిల్లా యంత్రాంగానికి సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఈనెల 3వ నుండి 11 తేదీ వరకు జరిగే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖల మంత్రులు విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. మంగళవారం రోజు మినీ మీటింగ్ హాలులో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రుల రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , యాదగిరిగుట్ట ఆలయ ఈ. ఓ భాస్కర్ రావు , అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ , రెవెన్యూ శాఖ , దేవాదయ శాఖ , ఆర్టీసీ , మున్సిపల్ కమిషనర్ , ట్రాన్స్ పోర్ట్ , ఎలక్ట్రిసిటీ , ఫైర్ , పంచాయితీ , ఎక్సైజ్ , వైద్య శాఖ , మిషన్ భగీరథ , ట్రాన్స్ కో , ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు , శాంతి భద్రతలు , పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను , అగ్నిమాపక పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను , సిపిఆర్ బృందాలను ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని వైద్య , ఆరోగ్య శాఖ అధికారులను , శానిటేషన్ పనుల కోసం పంచాయితీ శాఖ , ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి , యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ , ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 17వ అఖిలభారత పద్మశాలి సంఘం మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**హాజరైన జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశం.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని స్థానిక మార్కండేయ స్వామి ఆలయంలో మంగళవారం రోజు 17వ అఖిలభారత పద్మశాలి సంఘం మహాసభల పోస్టర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశం విచ్చేసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కుల బాంధవులందరూ ఈనెల 9వ తేదీ ఆదివారం రోజున నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరగబోయే మహాసభ కార్యక్రమానికి రాజాపేట మండలంలో ఉన్న అన్ని గ్రామాల పద్మశాలి కులస్తులందరూ విచ్చేసి మహసభల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొద్దుల నగేష్ కుమార్ నేత , చింతకింది శ్రీధర్ , ఉపాధ్యక్షులు గాడిపల్లి శ్రవణ్ కుమార్ , బింగి వైకుంఠం , ఆడెపు లక్ష్మీనారాయణ , బోగ హరినాథ్ , బిర్రు బాలకృష్ణ , ఎక్కలదేవ్ లక్ష్మీనారాయణ , బాలకిషన్ , గొట్టిపాముల సాయికృష్ణ , పెంట గోపాల్ , కొండ మనోహర్ , బొద్దుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సారపాకలో లైన్మెన్ దివాస్ కార్యక్రమం




**(బూర్గంపాడు/ మనవార్త /04, మార్చి,25)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ మండలం తాళ్ల గోమ్మూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ ఏఈ. ఉపేంద్ర ఆధ్వర్యంలో లైన్మెన్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా జీవన్ కుమార్ భద్రాచలం (డిఈ). మరియు (ఏడి) వేణు విచ్చేశారు. ఈ సందర్భంగా ఇరువూరు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలలో విద్యుత్ సరఫరా చేసేందుకు లైన్ మాన్ క్షేత్రస్థాయిలో పనిచేసే యుద్ధ వీరుల ఆన్ మ్యాన్డ్ ఆర్టిషన్ జేఎల్ఎం , ఏఎల్ఎం, ఎల్ ఎం, ఎస్ ఎల్ ఐ, ఎఫ్ఎం లను ప్రశంసించారు. ప్రమాదం జరగకుండా విద్యుత్ పనులుచేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అవార్డు ఇస్తూ సన్మానించి వారిని ఉత్తేజపరిచారు. క్రింద స్థాయిలో పని చేస్తున్న వారి భద్రతే సంస్థకి ముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు, సీఎండీ ఏంతో సహకారాన్ని అందిస్తున్నారని,లైన్ మాన్ దివాస్ కార్యక్రమం వారి ఆదేశాలతోనే చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశంసాపత్రాలు మెమొండోస్ అందజేశారు.

# వట పత్ర సాయి అవతారంలో లక్ష్మీనరసింహుడు....



**-యాదగిరిగుట్టలో 4వ రోజు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం 4వ రోజు లక్ష్మీనరసింహుడు వట పత్ర సాయి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో భాస్కరరావు మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్య మంత్రితో పాటు పలువురు మంత్రులు రానున్న నేపథ్యంలో యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలలో తగు ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా యాదగిరిగుట్ట దేవస్థానానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంచినీటి సౌకర్యాలను ఎండ తీవ్రతతో భక్తులు ఇబ్బంది పడకుండా చలువ పందిరళ్ళను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఈనెల 9వ తేదీ స్వామి వారి దివ్య విమాన రథోత్సవం సందర్భంగా భారీ ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు ఈవో భాస్కరరావు అన్నారు.

# విశ్వమాంగళ్య సభ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం




**ఉప్పల్, మార్చి 4, మన వార్త**

ఉప్పల్ డివిజన్ లోని శ్రీ శ్రీ నగర్‌లో విశ్వ మాంగల్య సభ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రీయ విద్యాలయం రిటైర్డ్ ప్రిన్సిపాల్ , సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ మేధా బ్రహ్మపుర్కర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర రిటైర్డ్ సీనియర్ మేనేజర్ రేణుక దేవి, వి ఎం ఎస్ భాగ్యనగర్ కార్యదర్శి డాక్టర్ ఆశా జోషి హాజరయ్యారు. గౌరీ జీతో కలిసి దీపం వెలిగించారు. సమాజంలో మహిళల మనస్సులను ఉద్ధరించడానికి విశ్వమాంగళ్య సభ, దాని కార్యకర్తల కృషి అభినందనీయమని రేణుక దేవి ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో దేవి జీ, భారతీ జీ, పద్మ జీ, అనితా జీ, విఎంఎస్ భాగ్యనగర్ కో-ఆర్డినేటర్ వరుణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో బిజెపి నేతలు సంబరాలు



**గంభీరావుపేట మార్చి 4 మనవార్త ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ గా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అయినటువంటి మల్కా కొమురయ్య భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా ఈరోజు గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు చేయడం జరిగినది మొన్న జరిగిన ఢిల్లీ రాజధాని లో బిజెపి పాగా వేసినట్టే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో టీచర్స్ ఎమ్మెల్సీగా మల్కా కొమురయ్య భారీ విజయం సాధించడం జరిగింది అదేవిధంగా రేపు వెలబడే గ్రాడ్యుయేట్ ఫలితాల్లో కూడా బిజెపి జెండా ఎగరవేస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ ప్రతి గ్రామంలో జెండా ఎగరవేస్తుందని అందుకుగాను ప్రతి ఒక్క కార్యకర్త పెద్ద ఎత్తున కష్టపడాలని కాంగ్రెస్ ప్రభుత్వము గద్దెనెక్కడానికి కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని అందుకని స్థానిక సంస్థల ఎన్నికల్లో వెళ్లకుండా సంవత్సరం గడిచిందని టీచర్లు మరియు మేధావులు ఆలోచన చేసి నిన్నటి రోజున మల్కా కొమరయ్య కి ఓట్లు వేశారని రాడియట్లు కూడా పూర్తిస్థాయిలో భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలియజేశారని రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా ప్రజలు భారతీయ జనతా వైపై ఉ న్నారని తెలంగాణ రాష్ట్రంలో రాబోయే భారతీయ జనతాటి ప్రభుత్వం అన్ని సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గంటా అశోక్ తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడె రమేష్ యువ మోర్చా అధ్యక్షుడు విగ్నేష్ గౌడ్ యువ మోర్చా జిల్లా నాయకులు పరుష గౌడ్ సీనియర్ నాయకులు లక్ష్మీపురం రాజు గౌడ్ సత్యనారాయణ నాగరాజు గౌడ్ ఆంజనేయులు నర్సింలు పుల్యానాయక్ మల్లేష్ యాదవ్ రాజిరెడ్డి స్వామి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి....



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రేపటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం రోజు టెలి కాన్ఫరెన్స్ ద్వారా మార్చి5 నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్. ప్రతీ పరీక్ష కేంద్రం లో సీసీ కెమెరాలు ఏర్పాటు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. అరగంట కొకసారి బెల్. పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్లు , ఎలాంటి పరికరాలు అనుమతి లేదు. గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉండనుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 29 పరీక్షా కేంద్రాలు , 12,558 మంది విద్యార్థులు పరీక్షలను వ్రాయ నున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయా లన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని , ఇంటర్ పరీక్షలకు మొత్తం 12,558 మంది విద్యార్థులు హాజరు కానుండగా , 29 పరీక్షా కేంద్రాలలో , ప్రథమ సంవత్సరం 6208 , ద్వితీయ సంవత్సరం 6350 మొత్తం 12,558 విద్యార్థులు పరీక్షలు వ్రాయ నున్నారని , ఇందుకు 29 చీఫ్ సూపరెండెంట్లు , 29 శాఖల అధికారులు , ఫ్లయింగ్ పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించ బడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని , సెల్ ఫోన్లు , ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాలలో అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్ష వ్రాసే సమయంలో అరగంట కొకసారి బెల్ మోగుతుందని , పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని , 144 సెక్షన్ అమలు , పోలీస్ బందోబస్తు , తదితర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడం , ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి , ఆశా వర్కర్లు , ఏఎన్ఎంలను నియమిస్తూ ఫస్ట్ ఎయిడ్ కిట్ తో అందుబాటులో ఉండాలని , కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్ , ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని , ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒత్తిడి కి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని , అల్ ది బెస్ట్ తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఇంటర్మీడియట్ విద్యాధికారి , రమణి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న బండారు శ్రీకాంత్ రావు



**గజ్వేల్ మార్చు 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో జరిగిన మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో ముఖ్యనేతలతో కలిసి పాల్గొన్న టిపిపిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, కార్యదర్శి నాయిని యాదగిరి,ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు అధ్యక్షత వహించగా, ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్ మంత్రులు దామోదర్ రాజనరసింహ, కొండ సురేఖ ,మైనంపల్లి హన్మంత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, వారి శ్రమ వల్లనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు. నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్ద ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీ పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలను ప్రజల్లోకి చేర్చే బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందన్నారు. కార్యకర్తలను గౌరవించడం ద్వారా పార్టీ మరింత బలపడుతుందని, వారు చేసే కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

# ఐహెచ్ఆర్సి ములుగు జిల్లా అధ్యక్షునిగా బానోతు వెంకన్న నియామకం



**ములుగు మార్చి 4 మనవార్త**

ములుగు జిల్లా అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షునిగా బానోత్ వెంకన్న నియామకం అయ్యారు. ములుగు జిల్లా గోవింద రావుపేట మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బానోత్ వెంకన్నను జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు షేక్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మానవ హక్కులకు ఎటువంటి భంగం కలగాకుండా తోడ్పడుతానని, మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ గొప్ప అవకాశం కల్పించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా పూర్తిస్థాయి కమిటీని నియమించిన తర్వాత మన హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని వెంకన్న అన్నారు.

# అటవీ శాఖ కార్యాలయంలో హస్తకలలపై శిక్షణ కార్యక్రమం




**ములుగు మార్చి 4 మనవార్త**

ములుగు జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఎస్ టి సిరి వాలంటరి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా లోని మేదరి కులస్తులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో చేతి వృత్తులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్నమెంటల్ (బాంభో) సామాగ్రి ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం లభించే విధంగా వస్తువులు తయారు చేయడం పై మధ్యప్రదేశ్ కు చెందిన ఇద్దరు ట్రయినలర్లు ద్వారా 30 మంది ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ పాల్గొని చేతివృత్తుల ద్వారా చేసే వస్తువులకు సమాజంలో విపరీతమైన ఆదరణ పెరిగిందని దీనిని మేదరకులస్తులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు. దీనికోసం ప్రభుత్వం ద్వారా సహాయం చేయడం జరుగుతుందని, దీంతో చేతి వృత్తుల వారికి సమాజంలో గౌరవ మర్యాదలతో పాటు ఆదాయ వనరులు కూడా పెరుగుతాయని ఆయన తెలిపారు. నెలరోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఇవ్వడంతో పాటు ఇక్కడ తయారు చేసిన వస్తువులను స్టాళ్ళ రూపంలో మార్కెట్లో అమ్మడం కోసం ప్రభుత్వం ద్వారా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్ఆర్ఓ డోలి శంకర్,ఎఫ్బిఓ శ్యామ్ సుందర్,శివ కృష్ణ తో పాటు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న మొక్కజొన్న డీలర్స్



**-మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వాజేడు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు...**

**వాజేడు మార్చి 4 మనవార్త** బహుళ జాతి కంపెనీ యొక్క జొన్న పంట వేసి పూర్తిగా నష్టపోయామని వాజేడు మండలం కొంగాల పంచాయతీ పరిధిలోగల రైతులు ఆవేదన చెందుతున్నరు. మొక్కజొన్న పంట వేసి పూర్తిగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు పొడపాటి ఆదిలక్ష్మి,ఇల్లెందుల వేణుబాబు,లేగల నాగేశ్వరరావు. మాడుగుల నరసింహారావు, లేగల పెదబాబు,గగ్గూరి సంజీవరావు,ఇల్లెందుల చిరంజీవి. మంగళవారం పంట నష్టాన్ని పరిశీలించిన వాజేడు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ అనంతరం వారు మాట్లాడుతూ కొంగాల పంచాయతీ పరిధిలోని ఎకరానికి నాలుగు టన్నులు దిగుబడి వస్తుందని మాయమాటలు చెప్పి హైటెక్ కంపెనీల వెంకటాపురం మండలానికి చెందిన డీలర్ తో మాట్లాడి పంట సాగు చేశారు అన్నారు. ఆరు కాలం కష్టపడి రైతులు పంట సాగు చేస్తే గింజ కూడా పోసుకోలేదని అన్నారు. దిగుబడి రాకపోవడం వల్ల మొక్కజొన్న రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని తెలియజేశారు. ఈ విషయంపై గత వారం రోజుల క్రితం మండల ఏఈఓ రాధిక పరిశీలించి రైతుల దగ్గర నుండి దరఖాస్తులు తీసుకున్నప్పటికీ నాలుగు ఎకరాలు చేసిన రైతుకి అర ఎకరం నష్టపరిహారం కింద పరిగణంలోకి తీసుకోవడం సరి కాదని వారన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు పేట సమ్మాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ వాజేడు మండల వైస్ ప్రెసిడెంట్,లేగల రవి మాదిగ,కార్యదర్శి మాడుగుల జ్యోతి ప్రసాద్ మాదిగ,కేసరి రాజు మాదిగ,మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లేగల.ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# పారిశుద్ధ కార్మికుల ధర్నా....



**గంభీరావుపేట మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ కార్మికులు మంగళవారం రోడ్డెక్కారు. పెండింగులో ఉన్న నాలుగు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై సుమారు గంటపాటు బైఠాయించి నిరసన. నాలుగు నెలల నుండి జీతాలు పెండింగ్లో ఉండటం వలన కుటుంబాలు పోషించుకోవడం భారంగా ఉందని ఆవేదన. జీతాలు అడుగుతే ఈవో లక్ష్మణ్ బెదిరిస్తున్నారని అంటున్న కార్మికులు. ధర్నా చేస్తున్న కార్మికుల వద్దకు ఎంపీడీవో రాజేందర్ అక్కడికి చేరుకొని వారం రోజుల్లో జీతాలు వచ్చేటట్టు చూస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించిన కార్మికులు.

# అన్నం మంచిగా లేక పిల్లల నాన్న అవస్థలు



**గంభీరావుపేట మార్చి 4 మనవార్త ప్రతిని**

గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీటి పీజీ ఆవరణలో ఉన్న ప్రాథమిక పాఠశాల తో పాటు ఉన్నత పాఠశాల బాలుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం, బాగోలేదంటూ పిల్లలు మొరపెట్టుకుంటున్నారు. అన్నం మెత్తగా అవుతుందని, దాన్ని తినలేక పోతున్నామని చెప్పారు. దీనికి వంట వాళ్లను అడగగా కొత్త బియ్యం అన్నం మెత్తగా అవుతుందని అది నిజమేనని, పైనుండే బియ్యం అలా వస్తున్నాయని చెప్పారు, దీనితోపాటు గాంధీ దగ్గర ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్లో కూడా ఇదే పరిస్థితి, ప్రభుత్వం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తామని ఆశ సూపి ఇలా చేయడం, సరికాదని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా నాణ్యమైన బియ్యం అందించి నాణ్యమైన భోజనం అందించాలని పిల్ల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఈ ఓ గంగారం వివరణ కోరగా అవి కొత్తబియ్యం అన్నం మెత్తగా అవుతున్నది నిజమే దాన్ని వాపాసు పంపించి నాణ్యమైన బియ్యం తెప్పిస్తానని వివరణ ఇచ్చారు.

# హసన్ పర్తి లో ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు



**హాసన్ వర్తి మర్చి 04(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండల కేంద్ర బస్టాండ్లో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు జన్మదినం సందర్భంగా హాసన్ పర్తి డివిజన్ లో బస్టాండ్ ఆవరణంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో తమ అభిమాన నాయకుడికి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసిన అనంతరం. పింగిలి వెంకట్రాం నరసింహ రెడ్డి. మరియు మహేందర్ రెడ్డి. తిరుపతి. డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మాట్లాడుతూ తమ నియోజకవర్గం మరియు మండల అభివృద్ధి పథకంలో ముందుకుపోతూ నిరంతరాయం కృషి చేస్తున్నారంటూ ఇలాగే ఆయురారోగ్యాలతో ముందు ముందు రాజకీయంగా ఎదగాలని కోరుకుంటూ పుట్టినరోజు వేడుకలు జరిగయి. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు. మండలాధ్యక్షులు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు. డివిజన్ అధ్యక్షులు. గ్రామ అధ్యక్షులు. మహిళా అనుబంధ సంఘాలు. యూత్ కాంగ్రెస్ నాయకులు. మరియు హాసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఎస్సీ బీసీ మైనారిటీ. ప్రజా ప్రతినిధులు. సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వాణి విద్యాలయంలో ఆకట్టుకున్న జాతీయ సైన్స్ డే వేడుకలు



**వేములవాడ మార్చి 04 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

అబ్బురపరిచిన విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలుకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ ఎంఈఓ కిషన్ ఈఎన్టీ వైద్య నిపుణులు వెంకట్‌బి కరస్పాండెంట్స్ బద్దం అనంతరెడ్డి పిల్లి మహేష్ తల్లితండ్రుల ప్రోత్సాహంతోనే సైన్స్ ఎగ్జిబిషన్ తయారు చేశామని విద్యార్థుల వెల్లడి..వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయం హైస్కూల్లో సర్ సివి రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ డే వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ మండల విద్యాధికారి కిషన్ ఈఎన్టి వైద్య నిపుణులు వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిషన్లను ప్రదర్శించగా గైడ్ టీచర్లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులకు తోటి విద్యార్థుల తల్లిదండ్రులకు వారు తయారు చేసిన పరికరాలు ప్రయోగాలను ఆ పరికరాల ఉపయోగాలను వివరించారు నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఇందులో తాము తయారు చేసిన పరికరాలను తోటి విద్యార్థులకు వివరించడం కూడా చాలా కొత్త అనుభూతిని అందిస్తుందని విద్యార్థులు తమ అనుభవాలను వ్యక్తం చేశారు. పాఠశాల కరస్పాండెంట్స్ బద్దం అనంతరెడ్డి, పిల్లి మహేష్, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఎగ్జిబిషన్ ప్రదర్శనను తయారు చేయగలిగామని వారి సూచనలు సలహాలు తమకు ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కిషన్, వైద్య నిపుణులు వెంకట్ మాట్లాడుతూ సైన్స్ అంటేనే చీకటి నుంచి వెలిగులోకి తీసుకువెళ్లే సాధనమే సైన్స్ అని తెలిపారు. సైన్సు పట్ల, విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని, రాబోయేటటువంటి పదవ తరగతి పరీక్షలకు ఎటువంటి భయం లేకుండా సన్నద్ధం కావాలని సూచించారు. అనంతరం కరస్పాండెంట్స్ బద్దం అనంతరెడ్డి, పిల్లి మహేష్ మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతీ సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించ గలుగుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల ద్వారా పెట్రోల్ బంకుల నిర్వహణ భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 4 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారండిఓసి కార్యాలయం నుంచి జిల్లాలోని ఆర్డీవోలు, జడ్పీ సీఈవో, తహసిల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు ఏటీఎం లతో స్వయం సహాయక బృందాల ద్వారా పెట్రోల్ బంక్ నిర్వహణ, యు డి ఐ డి సదరం, పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, వేసవి ముందస్తు జాగ్రత్తలు , పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిశీలన, తాగునీటి సమస్యలపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని, వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు బ్యాంకు ద్వారా రుణాలు ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మహిళలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ పెట్రోల్ బంక్ స్థాపన కోసం జిల్లాలో రహదారి పక్కన 10 కుంటల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించ వలసిందిగా అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఐదు రకాల కేటగిరీల దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని కొత్తగా రూపొందించిన యు డి ఐ డి పోర్టల్ లో 21 రకాల కేటగిరీలను చేర్చారని కలెక్టర్ వెల్లడించారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను కూల్చి వేసవి సెలవులు నాటికి పనులు ప్రారంభించి సెలవులు అనంతరం పాఠశాలల ప్రారంభం నాటికి నూతన భవనాలను నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో సీడ్ బ్యాంక్ లను నిర్వహించాలని, విద్యార్థులకు విత్తనాల సేకరణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ధరణి మాడ్యూల్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ దరఖాస్తులు ఏ కారణం తోటి పరిష్కరించలేదో ఈ సమాచారాన్ని పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు, కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, ఆర్ ఎం ఓ రమేష్, మిషన్ భగీరథ ఈ ఈ లు నలిని, తిరుమలేష్, డి ఎల్ పి ఓ భద్రాచలం సుధీర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బాలల హక్కులు, బాల్య వివాహ చట్టాలపై అవగాహనా సదస్సు



**హసన్ పర్తి మర్చి 04(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్స్ కి షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కులు, వివాహ చట్టాలు పైన అవగాహనా కార్యక్రమం చేపట్టంజరిగింది. ఈ అవగాహనా సదస్సులో జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్ హనంకొండ షేర్ ఎన్జీవో ఆర్. జమున మాట్లాడుతూ బాలలు ఎదురుకుంటున్న సమస్యలు ముఖ్యం గా బాల్య వివాహాలు, బాలకార్మికులు, బడి మానివేసిన పిల్లలు, బాలలపై లైంగిక వేధింపులు మరియు అక్రమ రవాణా మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరించారు,వాటికీ సంబదించిన చట్టాలను పిల్లలకు తెల్పి,పిల్లలు అన్ని రంగాలలో ముందు ఉండాలని దాని కోసం చదువు పైన ఇష్టం పెంచుకొని వారు ఆ దిశగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి అని,బాలలకు హక్కులను అనగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు,అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ బాధ్యతలను గురించి వివరించారు. హక్కులకు భంగం కలిగి నప్పుడు బాలలకు ఉన్నా చట్టల ద్వారా రక్షణ పొందాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చెయ్యాలని చెప్పారు. అదేవిధంగా సి ఎస్ ఎం జగన్ గారు మాట్లాడుతూ పిల్లలు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని, అపరిచితులను నమ్మవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో షేర్ ఎన్జీవో ప్రతినిధులు జమున, జగన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్స్ కృతిక రెడ్డి, ప్రహసీత్, భరత్ రెడ్డి,భార్గవి, విజయ రెడ్డి, మానస, సాయి శ్రీ, మెవినా, రుతమ్మ మరియు ఆశ వర్కర్స్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపిన బందెల



**హనుమకొండ మర్చి 04(మనవార్త ప్రతినిధి):**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బర్త్ డే సందర్భంగా టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజభద్రయ్య ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించి, మెమెంటో బహుకరించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ జనం కోసం అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉ సిల్ల నర్సింగరావు, బొడ్డు ప్రసాద్,శివాజీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్



**వేములవాడ మార్చి 04 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

నూతన వధు వరులును నిఖిల్ ప్రత్యూష మంగళవారం రోజున హాసన్ పర్తి లోని చింతగట్టు లోని తన నివాసంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్ వేములవాడ రాజన్న పట్టు వస్త్రంతో సన్మానించి లడ్డు ప్రసాదం అందించారు. తన చిన్ననాటి మిత్రుడు నిఖిల్ ధర్మారం క్యాంప్ లో పరిచయం అయి ఇప్పుడు మరింత ఎక్కువ ఫ్రెండ్ షిప్ అయ్యారు ఇలానే మన బంధం కొనసాగాలని వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో నూతన వధూవరులు నిఖిల్ ప్రత్యూష ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాడు ఓదెల నరేష్.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..




**జమ్మికుంట, మార్చి 04( మన వార్త ప్రతినిధి):**

సెయింట్ థామస్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగం విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ ఫాదర్ శరన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ హేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు పట్టాలను అందించారు. చిన్నారులు పట్టాలను అందుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం



**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పొలాలు ఎండిపోతున్నాయని రైతులు సాగునీరు విడుదల చేయాలని కోరిన వెంటనే రెండు రోజుల క్రితం కాల్వను పరిశీలించి ఇచ్చిన మాట ప్రకారం మంగళ వారం రోజు భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేటి సాయంత్రం ముత్తిరెడ్డి గూడెం వద్ద రైతులను ఒప్పించి మరియు దీప్తి హొటల్ పక్కన ఆగి ఉన్న బస్వపురం కాల్వ పనులు పుర్తి చేయించి బస్వపురం ప్రాజెక్ట్ నుండి గచ్చు బాయి చేరువుకు నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ కాల్వ ద్వారా పెంచికల్ పహాడ్ , రామచంద్రాపురం , కేసారం , బాలంపల్లి , చందుపట్ల , కుమ్మరి గూడెం , వీరవెల్లి చెరువులు నిండుతున్నాయి. నీటి విడుదలపై రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులతో కలిసి నీటి ప్రవాహాన్ని పరిశీలించి నీరు రావడంతో గంగమ్మకు పూలు చల్లి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి సుపర్డెంట్ ఆర్ ఎం ఓ ల పైన చర్యలేవి



**- సామాజిక కార్యకర్త అమ్మ వెంకటేష్ యాదవ్...**

**హుజురాబాద్,మార్చి 04( మన వార్త ప్రతినిధి ):**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి లో వారం రోజుల క్రితం సుమారు 17 మంది వ్యక్తులను ఎమ్ న్ ఓ లను సెక్యూరిటీ ఎక్స్ రే విభాగానికి చెందిన వ్యక్తును జిల్లా అదనపు కలెక్టర్ విధుల నుండి తొలగించడం జరిగిందని,కాగా విచారణలో భాగంగా చిన్న స్థాయి సిబ్బంది తప్పే గాని పెద్ద స్థాయి అధికారుల తప్పు లేదా అని సామాజిక కార్యకర్త అమ్మ వెంకటేష్ యాదవ్ ప్రశ్నించారు.ప్రభుత్వ ఆసుపత్రి కి వస్తున్న నిరుపేద ప్రజలు వస్తే ఈ ఆసుపత్రి లో వైద్యం చేయకపోవడం కాగా వచ్చిన వారిని ప్రైవేట్ ఆసుపత్రికి అక్రమంగా తరలిస్తున్న నేపథ్యంలో ఆ వ్యక్తులపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేశారు. కానీ ఆ వ్యక్తులు తప్పు చేశారు అని ఏ నిర్ధారణతో వారిపై చర్యలు తీసుకున్నారు. వాటికి కారకులైన ఆసుపత్రి సూపరిండెంట్ ,ఆర్ ఎమ్ ఓ ల పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్ని%శీ%చారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన వ్యక్తులను ఏ ఆసుపత్రికి తరలించారో విచారణలో తెలియలేదా లేక బాడా అధికారులు కాబట్టి వీరి పైన చర్యలు తీసుకోకుండా వదిలేసి అమాయకమైన చిన్న ఉ ద్యోగం చేసుకునే వ్యక్తులను సస్పెండ్ చేయడం సమంజసం కాదని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కి ఈ ఏరియా ఆస్పత్రి వ్యవహారం పైన మళ్ళీ విచారణ చేపట్టి సంబంధిత అధికారుల పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ ని కోరినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని కాలయాపన చేసి సద్దుమణిగించే ప్రయత్నం చేస్తే విషయాన్ని రాష్ట్ర వైద్య విధానం పరిషత్ కమిషనర్ ను కలిసి దీని వెనుక ఉన్న పెద్ద నాయకులు,అధికారులు ఆడుతున్న నాటకాలపై చర్యలు తీసుకునేలా చూస్తానని, ఈ హుజురాబాద్ సమస్యను రాష్ట్ర సమస్యగా చేసి పేద ప్రజలకు న్యాయం జరిగే వరకూ ఎక్కడికైనా ఎంతవరకైనా పోరాడుతానని హెచ్చరించారు.

## ప్రముఖ సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం



హైదరాబాద్ లోని నిజాంపేటలో నివాసం ఉంటున్నారు కల్పన దంపతులు. కాగా ఆమె ఆత్మహత్యాయత్నంకు కారణం తెలియాల్సి ఉంది. నిద్రమాత్రలు మింగి ఆమె ఆత్మహత్యాయత్నం చేశారని సమాచారం, కాగా సమాచారం అందుకున్న పోలీసులు తలుపులు పగలగొట్టి ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం వైద్యులు కల్పనకు చికిత్స అందిస్తున్నారు.కల్పనా భర్త ప్రసాద్ ను కేపీహెచ్‌బి పోలీసులు విచారిస్తున్నారు. నిజాంపేట్ లోని ఇంట్లో ఒక్కతే ఉంటున్న కల్పన. చెన్నైలో ఉంటున్న కల్పన భర్త ప్రసాద్. రెండు రోజులుగా డోర్ తీయకపోవడంతో ప్రసాద్ కు ఫోన్ చేసిన స్థానికులు. దాంతో ఈరోజు మధ్యాహ్నం చెన్నై నుంచి వచ్చాడు కల్పనా భర్త ప్రసాద్. ప్రస్తుతం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు కల్పన.

## ఘనంగా విద్యోదయ పాఠశాల 32 వ వార్షికోత్సవ వేడుకలు




**-45 మంది విద్యార్థులతో ప్రారంభమై 3500 విద్యార్థుల వరకు అభివృద్ధి....**

**-ఎంతోమంది విద్యార్థులకు ఉచిత విద్యనదించింది....**

**-రామస్వామి కృషి చిరస్మరణీయం...**

**జమ్మికుంట:04( మన వార్త ప్రతినిధి): జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ హై** స్కూల్ 32 వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.విద్యోదయ పాఠశాల డైరెక్టర్ జ్యోతి,డైరెక్టర్ ఆర్యన్ కౌశిక్ , అకాడమిక్ డైరెక్టర్ మహాలక్ష్మి నిర్వహణ సారధ్యంలో జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థల 32వ వార్షికోత్సవ వేడుకలు 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,పట్టణ సిఐ వరంగంటి రవి, జమ్మికుంట మండల విద్యాధికారిని వేముగంటి హేమలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ విద్యోదయ స్కూల్ వ్యవస్థాపకుడైన యేబూషి రామస్వామి ని గుర్తుకు తెచ్చుకున్నారు. మధ్య ఉన్న స్నేహ సంబంధాన్ని, రామస్వామి చేసిన కృషిని, కష్టాన్ని, సేవలను, పాఠశాల నిర్వాణ గురించి వివరించారు. ఈ వేడుకలకు రామస్వామి లేకపోవడం చాలా బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు.జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి మాట్లాడుతూ సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను ఉద్దేశించి, చదువు గొప్పతనాన్ని విద్యార్థి చేయవలసిన మంచిని గురించి, చెడు మార్గాలను ఎంచుకోకుండా సవ్యమైన జీవితాన్ని గడపాలని, ఇతరులకు మార్గదర్శిగా నిలచి తల్లిదండ్రులకు,గురువులకు పేరు తేవాలని సూచించారు.అనంతరం మండల విద్యాధికారిని వేముగంటి హేమలత మాట్లాడుతూ చదువు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కష్టంగా కాకుండా ఇష్టంగా శ్రద్ధగా చదవాలని, అన్ని రంగాల్లో రాణించాలని, దానికి మీ కృషి ఎంతో అవసరం అని విద్యార్థులకు చెప్పారు. పాఠశాల యాజమాన్యం మీ అందరికీ అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించిందని,విద్యోదయ యాజమాన్యం,ఉపాధ్యాయ బృందం ఎల్లవేళలా మీతో కష్టపడినందుకు, మీరు మంచి మార్కులు సాధించి, విద్యోదయ పాఠశాలకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకరావాలని కోరారు.విద్యోదయ పాఠశాల డైరెక్టర్ ఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ తన తండ్రి అయిన రామస్వామి 45 మంది విద్యార్థులతో పాఠశాలను ప్రారంభించి 3500 మంది విద్యార్థులుగా అభివృద్ధి చెందుతూ, ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించి, విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపారనే విషయాలను గుర్తు చేశారు.విద్యోదయ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లు,ఇంజనీర్లు,టీచర్లు అయ్యారని తెలిపారు. తల్లిదండ్రుల సహాయ సహకారాలు, విద్యాభిమానుల, శ్రేయోభిలాషుల ఆశీస్సులు తనకుంటే తండ్రి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలోనూ, అహర్నిశలు శ్రమిస్తానని,రామస్వామి లేని లోటును తీర్చలేక పోవచ్చు, కానీ తన వంతు కృషి చేస్తానని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రీడలు, క్విజ్ వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థిని, విద్యార్థుల నాటకాలు, సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను ఎంతో గానో ఆకర్షించాయి.తదనంతర కార్యక్రమంలో తొమ్మిదోవ తరగతి విద్యార్థులు పదోవ తరగతి విద్యార్థులకు వీడ్కోల్పు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చాంపియన్స్ ట్రోఫీ-2025లో
# ఆస్ట్రేలియా పై భారత్ ఘన విజయం




చాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా జట్లు మధ్య జరిగిన తొలి సెమీఫైనల్లో భారత్ ఘన విజయం. భరత్ దుబాయ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసింది.స్టీవ్ స్మిత్ (73), అలెక్స్ క్యారీ (61) అర్ధ సెంచరీలతో రాణించడంతో ఆసీస్ భారత్ ముందు ఫైటింగ్ టోటల్‌ను ఉంచింది. 49.3 ఓవర్లలో ఆ జట్టు 264 పరుగులకు ఆలౌటైంది.ఛేదనలో భారత్ ఆదిలోనే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ 8, రోహిత్ శర్మ 28 పరుగులు చేసి ఔటయ్యారు. విరాట్ కోహ్లి 84 పరులతో భారత్ గెలుపులో కీలక పాత్ర పోషించాడు. చివర్లో హార్దిక్ పాండ్యా భారీ షాట్లతో అలరించారు. 48.1 ఓవర్లలో ఆస్ట్రేలియా 264 పరుగుల లక్ష్యాన్ని కే ఎల్ రాహుల్ సిక్స్ తో భారత్ విజయం సాధించింది.

